

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 37 గురువారం 22 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి

తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు



వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

వరంగల్ జిల్లా: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల

మంచిర్యాలలో మళ్ళీ రాజుకున్న విభేదాలు..

ఎమ్మెల్యే అనుచరుడిపై దాడి



ప్రేమ్ సాగర్ రావు వర్గీయుడు దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలు

తల్లాపేట గ్రామంలో ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు

కొన్ని రోజుల క్రితం బతుకమ్మ వేడుకల్లోనూ ఇరువర్గాల మధ్య ఘర్షణ

మంచిర్యాల జిల్లాలో రాజకీయ వర్గపోరు మరోసారి భగ్గుమంది. దండేపల్లి మండలం తల్లాపేట గ్రామంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనుచరుడిపై ప్రత్యర్థి వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే

రీల్ పిచ్చి.. అలల్లో కొట్టుకుపోతున్న బిడ్డ..

పట్టించుకోని తల్లిదండ్రులు!



సోషల్ మీడియా రీల్ కోసం ఓ జంట కన్నబిడ్డను పట్టించుకోని వైనం

సముద్రపు అలల్లో చిన్నారి కొట్టుకుపోతున్నా చిత్రీకరణ ఆపలేదు

గమనించి చిన్నారిని కాపాడి తల్లిదండ్రులకు అప్పగించిన ఓ అపరిచితుడు

ఈ వీడియో వైరల్ కావడంతో ఆ జంటపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం

సోషల్ మీడియా మోజులో పడి కొందరు కనీస బాధ్యతలను కూడా విస్మరిస్తున్నారు. తాజాగా ఓ జంట తమ కన్నబిడ్డ ప్రాణాల కంటే సోషల్ మీడియా రీల్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన ఘటన తీవ్ర విమర్శలకు దారి తీసింది. సముద్ర తీరంలో చిన్నారి అలల తాకిడికి

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు..

పిల్ల చేష్టలని కొట్టిపడేసిన బీజేపీ..



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు.

ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు (ఝాష్ట్రబశ్రీ ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్ఎస్ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు

ఆత్మనిర్భర్ భారత్ సాధనే

మన లక్ష్యం కావాలి ప్రధాని మోదీ

ఆత్మనిర్భరత సాధన కోసం ఏకతాటిపైకి రావాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన భారత్, ఆత్మనిర్భర్ భారత్ సాధనే మన లక్ష్యం కావాలని అన్నారు. దేశ గౌరవాన్ని దెబ్బతీసి, సమాజాన్ని విభజించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.



న్యూఢిల్లీ, అక్టోబర్ 20: ఆత్మనిర్భరత సాధన కోసం ఏకతాటిపైకి రావాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన భారత్, ఆత్మనిర్భర్ భారత్ సాధనే మన లక్ష్యం కావాలని అన్నారు. దేశ గౌరవాన్ని దెబ్బతీసి, సమాజాన్ని విభజించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. భారతీయ సంస్కృతిని ద్వేషించే వారిని ఎదుర్కోవాలని అన్నారు. మాతృభూమిపై శత్రువులను గుర్తించి వారిని ఓడించేందుకు సంకల్పం తీసుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తూర్పు ఢిల్లీలో ఐపీ ఎక్స్‌టెన్షన్‌లోని ఉత్సవ్ మైదానంలో నిర్వహించిన దసరా వేడుకలు, రావణ దహనం కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రకటించిన 'రాముడి నుంచి రాష్ట్రం.. దైవం నుంచి దేశం' సంకల్పాన్ని నెరవేరుస్తామని దేశ ప్రధాని స్పష్టం చేశారు. దేశమంతా రామమయం.. గ్రామగ్రామాన రామలీలలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని చెప్పారు. విజయదశమి కేవలం పండుగ కాదని.. భారతదేశ ప్రాణశక్తి అని అభివర్ణించారు. రామలీలా మైదానంలో నిర్వహించే ప్రదర్శనలతో శ్రీరాముడి ఆదర్శాలను సజీవంగా ఉంచుతున్నామని తెలిపారు. దుష్టశక్తులు, దౌర్జన్యాల అంతానికి, అసత్యంపై సత్యం, అధర్మంపై ధర్మం సాధించే విజయానికి దసరా పండుగ ప్రతీక అని గుర్తు చేశారు.వేల సంవత్సరాలుగా శ్రీరాముడిని ఆరాధిస్తున్న భారతీయ సంస్కృతి మనదని ఈ సందర్భంగా పీఎం మోదీ చెప్పారు. రావణ సంహారమే కాదు.. మానవాళికి శ్రీరాముడు ఆదర్శాలను అందించారని వివరించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యం, ధర్మం, నీతి మార్గాన్ని శ్రీరాముడు వీడలేదని అన్నారు. రాజ్యాధికారం లభించినా, వనవాసం ఎదురైనా సమభావంతో ఆయన నిలిచారని చెప్పారు. నిషాదరాజును ఆలింగనం చేసుకుని, శబరి మాతను గౌరవించారని అన్నారు. దయ, కరుణ, ప్రేమ, సామరస్యాలకు శ్రీరాముడు నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. సమానత్వం, న్యాయం, ప్రజా సంక్షేమానికి ప్రతీక రామరాజ్యమని పేర్కొన్నారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల సంక్షేమమే లక్ష్యం కావాలని అన్నారు.పేదలు, అణగారిన వర్గాల సేవకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని మోదీ చెప్పారు. సంక్షోభం ఎంత పెద్దదైనా.. మన సామర్థ్యంపై మనకు నమ్మకం ఉండాలని పేర్కొన్నారు. ఇతరులపై ఆధారపడకుండా సొంత వనరులతో సమస్యలకు పరిష్కారం కనుగొనాలని తెలిపారు. సమష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతో అసాధ్యమైన లక్ష్యాలను సుసాధ్యం చేయవచ్చునని అన్నారు. ఆత్మవిశ్వాసం, అచంచల సంకల్పం విజయానికి మూల మంత్రాలని ప్రధాని మోదీ వివరించారు.

ప్రజాశక్తితో ప్రజా సంక్షేమం.. ప్రతి పౌరుడి ఆకాంక్షలను నెరవేర్చాలని ప్రధాని మోదీ తెలిపారు. దేశ పురోగతికి ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ కీలకమని వ్యాఖ్యానించారు. విదేశాలకు తరలించిన ప్రాచీన కళాఖండాలను భారత్‌కు తిరిగి తీసుకొస్తున్నామని

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
22 గురువారం - అక్టోబర్ 2026

ఆత్మనిర్భర్ భారత్ సాధనే మన లక్ష్యం కావాలి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: ఆత్మనిర్భరత సాధన కోసం ఏకతాటిపైకి రావాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన భారత్, ఆత్మనిర్భర్ భారత్ సాధనే మన లక్ష్యం కావాలని అన్నారు. దేశ గౌరవాన్ని దెబ్బతీసి, సమాజాన్ని విభజించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. భారతీయ సంస్కృతిని ద్వేషించే వారిని ఎదుర్కోవాలని అన్నారు. మాతృభూమిపై శత్రువులను గుర్తించి వారిని ఓడించేందుకు సంకల్పం తీసుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తూర్పు ఢిల్లీలో ఐపీ ఎక్స్‌టెన్షన్‌లోని ఉత్సవ్ మైదానంలో నిర్వహించిన దసరా వేడుకలు, రావణ దహనం కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రకటించిన 'రాముడి నుంచి రాష్ట్రం.. దైవం నుంచి దేశం' సంకల్పాన్ని నెరవేరుస్తామని దేశ ప్రధాని స్పష్టం చేశారు. దేశమంతా రామమయం.. గ్రామగ్రామాన రామలీలలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని చెప్పారు. విజయదశమి కేవలం పండుగ కాదని.. భారతదేశ ప్రాణశక్తి అని అభివర్ణించారు. రామలీలా మైదానంలో నిర్వహించే ప్రదర్శనలతో శ్రీరాముడి ఆదర్శాలను సజీవంగా ఉంచుతున్నామని తెలిపారు. దుష్టశక్తులు, దౌర్జన్యాల అంతానికి, అసత్యంపై సత్యం, అధర్మంపై ధర్మం సాధించే విజయానికి దసరా పండుగ ప్రతీక అని గుర్తు చేశారు.వేల సంవత్సరాలుగా శ్రీరాముడిని ఆరాధిస్తున్న భారతీయ సంస్కృతి మనదని ఈ సందర్భంగా పీఎం మోదీ చెప్పారు. రావణ సంహారమే కాదు.. మానవాళికి శ్రీరాముడు ఆదర్శాలను అందించారని వివరించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యం, ధర్మం, నీతి మార్గాన్ని శ్రీరాముడు వీడలేదని అన్నారు. రాజ్యాధికారం లభించినా, వనవాసం ఎదురైనా సమభావంతో ఆయన నిలిచారని చెప్పారు. నిషాదరాజును ఆలింగనం చేసుకుని, శబరి మాతను గౌరవించారని అన్నారు. దయ, కరుణ, ప్రేమ, సామరస్యాలకు శ్రీరాముడు నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. సమానత్వం, న్యాయం, ప్రజా సంక్షేమానికి ప్రతీక రామరాజ్యమని పేర్కొన్నారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల సంక్షేమమే లక్ష్యం కావాలని అన్నారు.పేదలు, అణగారిన వర్గాల సేవకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని మోదీ చెప్పారు. సంక్షోభం ఎంత పెద్దదైనా.. మన సామర్థ్యంపై మనకు నమ్మకం ఉండాలని పేర్కొన్నారు. ఇతరులపై ఆధారపడకుండా సొంత వనరులతో సమస్యలకు పరిష్కారం కనుగొనాలని తెలిపారు. సమష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతో అసాధ్యమైన లక్ష్యాలను సుసాధ్యం చేయవచ్చునని అన్నారు. ఆత్మవిశ్వాసం, అచంచల సంకల్పం విజయానికి మూల మంత్రాలని ప్రధాని మోదీ వివరించారు.

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు.. పిల్ల చేష్టలని కొట్టిపడేసిన బీజేపీ..

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు.ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్ఎస్ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు .ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేసే ముందు ఆ సంస్థ గురించి అధ్యయనం చేయాలని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ సూచించారు (దీజ్రీ =ఝషఅశీఆ్ శీ =ఝష్ట్రబశ్రీ ఎశీఎఎవఅ్ం). మహిళల కోసం ప్రత్యేకంగా పనిచేసే విభాగం ఆర్ఎస్ఎస్‌కు ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఆ సంస్థ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఎంత ప్రాధాన్యం ఉందో ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాకుండా, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఎంపీ విషయంలో కాంగ్రెస్ తీసుకున్న చర్యలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు

వరంగల్ జిల్లా: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు.. పిల్ల చేష్టలని కొట్టిపడేసిన బీజేపీ..

ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు (=ఝష్ట్రబశ్రీ +ఝఅసష్ట్రఅ ఝఎశీబ్ =ూూ).

ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్ఎస్ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు (=ఝష్ట్రబశ్రీ +ఝఅసష్ట్రఅ =ూూ =వఝుతీఎ).

ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేసే ముందు ఆ సంస్థ గురించి అధ్యయనం చేయాలని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ సూచించారు (దీజ్రీ =ఝషఅశీఆ్ శీ =ఝష్ట్రబశ్రీ ఎశీఎఎవఅ్ం). మహిళల కోసం ప్రత్యేకంగా పనిచేసే విభాగం ఆర్ఎస్ఎస్‌కు ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఆ సంస్థ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఎంత ప్రాధాన్యం ఉందో ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాకుండా, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఎంపీ విషయంలో కాంగ్రెస్ తీసుకున్న చర్యలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు.

మంచిర్యాలలో మళ్ళీ రాజుకున్న విభేదాలు.. ఎమ్మెల్యే అనుచరుడిపై దాడి

ప్రేమ్ సాగర్ రావు వర్గీయుడు దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలు తల్లాపేట గ్రామంలో ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు

కొన్ని రోజుల క్రితం బతుకమ్మ వేడుకల్లోనూ ఇరువర్గాల మధ్య ఘర్షణ మంచిర్యాల జిల్లాలో రాజకీయ వర్గపోరు మరోసారి భగ్గుమంది. దండేపల్లి మండలం తల్లాపేట గ్రామంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనుచరుడిపై ప్రత్యర్థి వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే వర్గీయుడైన ఆకుల దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

వివరాల్లోకి వెళితే, తల్లాపేటలో ఆకుల దుర్గప్రసాద్‌పై ప్రత్యర్థులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయనను హుటాహుటిన చికిత్స నిమిత్తం లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీగా పోలీసు బలగాలను మోహరించారు.కాగా, అక్టోబర్ 18న బతుకమ్మ వేడుకల సందర్భంగా కూడా ఇదే గ్రామంలో ప్రేమ్ సాగర్ రావు వర్గానికి, ప్రత్యర్థి వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆ వివాదం జరిగిన కొద్ది రోజులకే ఈ దాడి జరగడం గమనార్హం. పాత కక్షలే ఈ దాడికి కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రీల్ పిచ్చి.. అలల్లో కొట్టుకుపోతున్న బిడ్డ.. పట్టించుకోని తల్లిదండ్రులు!

సోషల్ మీడియా రీల్ కోసం ఓ జంట కన్నబిడ్డను పట్టించుకోని వైనం సముద్రపు అలల్లో చిన్నారి కొట్టుకుపోతున్నా చిత్రీకరణ ఆపలేదు గమనించి చిన్నారిని కాపాడి తల్లిదండ్రులకు అప్పగించిన ఓ అపరిచితుడు ఈ వీడియో వైరల్ కావడంతో ఆ జంటపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం

సోషల్ మీడియా మోజులో పడి కొందరు కనీస బాధ్యతలను కూడా విస్మరిస్తున్నారు. తాజాగా ఓ జంట తమ కన్నబిడ్డ ప్రాణాల కంటే సోషల్ మీడియా రీల్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన ఘటన తీవ్ర విమర్శలకు దారి తీసింది. సముద్ర తీరంలో చిన్నారి అలల తాకిడికి ఇబ్బంది పడుతున్నా పట్టించుకోకుండా రీల్ వీడియో చిత్రీకరణలో మునిగిపోయిన తల్లిదండ్రుల నిర్లక్ష్యం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.అసలేం జరిగిందంటే..!

ఓ జంట తమ చిన్నారితో కలిసి సముద్ర తీరానికి వెళ్లారు. అక్కడ వారు తమ ఫోన్ లేదా సెల్ఫీ స్టిక్‌తో రీల్ వీడియో తీయడం ప్రారంభించారు. మొదట తల్లి, చిన్నారి చేతులు పట్టుకుని నడిపించినా, ఆ తర్వాత వారు కెమెరాకు పోజులివ్వడంలో నిమగ్నమయ్యారు.

ఈ క్రమంలో అదుపుతప్పిన చిన్నారి సముద్రపు అలల తాకిడికి కిందపడిపోయింది. అలలు బలంగా కొడుతుండటంతో ఆ చిన్నారి లేవడానికి ఇబ్బంది పడుతున్నా, తల్లిదండ్రులు మాత్రం తమ చిత్రీకరణను కొనసాగించారు.అక్కడే ఉన్న ఓ అపరిచితుడు ఈ విషయాన్ని గమనించి వెంటనే స్పందించాడు. నీళ్లలో ఇబ్బంది పడుతున్న చిన్నారి వద్దకు వెళ్లి, చేయి పట్టుకుని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాడు. ఆ తర్వాత తల్లిదండ్రులను పిలిచి చిన్నారిని వారికి అప్పగించాడు. ఈ ఘటనను చూశానని పేర్కొంటూ ఓ 'ఎక్స్' (ట్విట్టర్) వినియోగదారుడు ఈ వీడియోను షేర్ చేయడంతో ఇది వెలుగులోకి వచ్చింది.ఈ వీడియో చూసిన నెటిజన్లు ఆ జంటపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "సోషల్ మీడియా పిచ్చిలో పడి కన్నబిడ్డ ప్రాణాలను కూడా పట్టించుకోరా?" అంటూ మండిపడుతున్నారు. తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, ఈ ఘటన ఎక్కడ? ఎప్పుడు జరిగింది? వీడియోలో ఉన్న వ్యక్తులు ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. కొందరు ఈ వీడియో ప్రామాణికతను కూడా ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా ఈ ఘటన సోషల్ మీడియా వ్యసనం మానవ సంబంధాలపై, ముఖ్యంగా తల్లిదండ్రుల బాధ్యతలపై చూపిస్తున్న ప్రభావాన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తున్నాయా?

ఈ 5 తప్పులు చేస్తే మీ డబ్బు, వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడినట్లే!

- ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పొద్దు
- ఖాతా బ్లాక్ అవుతుందనే హెచ్చరికలకు తొందరపడి స్పందించకండి
- తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయకండి
- ఫోన్ నంబర్ కనిపిస్తోందని కాలర్‌ను నమ్మకండి
- అనుమానాస్పద లింక్‌లను తెరవకండి
- మోసం జరిగితే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి

"మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అవుతుంది.. మీ పార్సిల్ ఆగిపోయింది.. మీ మొబైల్ నంబర్ కట్ కాబోతోంది.." ఇలా చెప్పే ఫోన్ కాల్స్ మీకు ఎప్పుడైనా వచ్చాయా? అవతలి వ్యక్తి నమ్మకంగా మాట్లాడటం, మన వ్యక్తిగత వివరాలు కొన్ని చెప్పడం, వెంటనే స్పందించాలని ఒత్తిడి చేయడం ద్వారా మోసగాళ్లు వల వేస్తుంటారు. కాస్త ఏమరపాటుగా ఉన్నా ఓటీపీ చెప్పడం లేదా తెలియని లింక్‌ను తెరవడం వల్ల డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు ఈ ఐదు తప్పులకు దూరంగా ఉండాలి.

1. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ చెప్పకండి

బ్యాంకు ఖాతాను సురక్షితంగా ఉంచాలన్నా, డబ్బు తిరిగి ఇప్పించాలన్నా ఓటీపీ చెప్పాలని కొందరు ఫోన్ చేస్తుంటారు. ఇలాంటి మాటలు నమ్మకండి. ఓటీపీ ద్వారా లావాదేవీకి అనుమతి లభించవచ్చు లేదా ఖాతాలోకి ప్రవేశించే అవకాశం ఏర్పడవచ్చు. యూపీఐ పిన్, ఏటీఎం కార్డు పిన్, సీవీవీ, పాస్‌వర్డ్‌లను కూడా ఎవరికీ వెల్లడించకూడదు. వివరాలు అడిగితే కాల్ కట్ చేసి, సంబంధిత సంస్థ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా సంప్రదించాలి.

2. తొందరపెట్టే మాటలకు భయపడకండి

"ఐదు నిమిషాల్లో మీ ఖాతా బ్లాక్ అవుతుంది", "వెంటనే స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" వంటి హెచ్చరికలతో మోసగాళ్లు భయపెడుతుంటారు. ఆందోళనలో నిర్ణయం తీసుకోకుండా కాసేపు ఆగి, విషయాన్ని నిర్ధారించుకోవాలి. బ్యాంకు ఖాతాలో సమస్య ఉందని చెబితే, మీకు తెలిసిన అధికారిక నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోండి. అనుమానాస్పద కాలర్ ఇచ్చిన నంబర్‌కు తిరిగి కాల్ చేయడం లేదా అతను పంపిన లింక్‌ను తెరవడం చేయకండి.

3. తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయకండి

రిఫండ్ ఇప్పిస్తామని, సాంకేతిక సమస్యను పరిష్కరిస్తామని చెప్పి కొందరు కొత్త యాప్‌లను ఇన్‌స్టాల్ చేయమంటారు. తర్వాత ఫోన్ స్క్రీన్‌ను షేర్ చేయాలని లేదా రిమోట్ యాక్సెస్ ఇవ్వాలని అడగవచ్చు. ఇలా చేస్తే మీ వ్యక్తిగత సమాచారం బయటపడటంతో పాటు ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఉంది. ఫోన్ చేసిన వ్యక్తి నిజమైన ప్రతినిధి అని నిర్ధారణ కానంతవరకు ఇలాంటి అనుమతులు ఇవ్వకండి. అవసరమైతే సంస్థ అధికారిక కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించండి.

4. నమ్మకంగా మాట్లాడుతున్నారని నిజమని అనుకోకండి

అవతలి వ్యక్తి ప్రొఫెషనల్‌గా మాట్లాడటం, ప్రముఖ సంస్థ పేరు చెప్పడం, మీ వ్యక్తిగత వివరాలు తెలిసి ఉండటం వల్ల అతను నిజమైన వ్యక్తి అని నిర్ధారించలేం. ఫోన్ నంబర్ కూడా నకిలీగా కనిపించేలా మార్చే అవకాశం ఉంది. అనుమానం వస్తే కాల్ కట్ చేసి, ఆ సంస్థ అధికారిక మార్గాల ద్వారా మీరే సంప్రదించండి. నిజానిజాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పి మరిన్ని వ్యక్తిగత వివరాలు ఇవ్వకండి.

5. మోసం జరిగితే ఫిర్యాదు చేయడంలో ఆలస్యం చేయకండి

పొరపాటున ఓటీపీ లేదా ఇతర రహస్య వివరాలు చెప్పినా, అనుమానాస్పద లావాదేవీకి అనుమతి ఇచ్చినా వెంటనే స్పందించాలి. మీ బ్యాంకును అధికారిక మార్గంలో సంప్రదించి ఖాతాను సురక్షితం చేసుకోవాలి. డబ్బు మోసపూరితంగా బదిలీ అయితే వెంటనే బ్యాంకుకు తెలియజేయడంతో పాటు భారత సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయండి. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లోనూ ఫిర్యాదు చేయవచ్చు. త్వరగా స్పందించడం వల్ల నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మార్కండేయ ఆలయ నిర్మాణానికి భోజేందర్ రెడ్డి రూ.లక్ష విరాళం..

జగిత్యాల/ గొల్లపల్లి: గొల్లపల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

గొల్లపల్లిమండలంలోని శంకర్రావుపేట గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు. అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు భోజేందర్ రెడ్డికి శ్రీ భక్త మార్కండేయ స్వామి చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు



ఘనంగా దుర్గాదేవి శోభయాత్ర....

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

.



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో అత్యంత కోలాహలంగా, భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న అమ్మభవాని సేవాసమితి ఆధ్వర్యంలోని దుర్గాదేవిని విజయదశమి పర్వదినాన అత్యంత వైభవంగా శోభయాత్ర మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ సాగే ఈ ఊరేగింపు కనులపండువగా సాగింది. మహిళల నృత్యాలు ఆటపాటలతో శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో పిల్లల వివిధ వేషధారణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శోభయాత్ర అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.



కుష్టు వ్యాధి రహిత జగిత్యాలే మన లక్ష్యం

- నేటి నుండి జగిత్యాల జిల్లాలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. జి. సుజాత....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

కుష్టు వ్యాధి రహిత జగిత్యాలే లక్ష్యంగా జిల్లాలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ఎల్ సి డి సి నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సుజాత తెలిపారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం.లు, పి.హెచ్.సి. యు పి హెచ్ సి. ఆరోగ్య బృందాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు అనుమానితులను గుర్తిస్తారని తెలిపారు.

కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు:కుష్టు అనుమానితులను గుర్తించడం, ప్రారంభ దశలోనే వ్యాధిని నిర్ధారించడం,

ఉచిత వీణు చికిత్స అందించడం, చేతులు, కాళ్లు, ముఖంలో శాశ్వత వైకల్యాలను నివారించడం వంటి కార్యక్రమాలను చెప్పాడుతామన్నారు. స్పర్శ తెలియని తెల్లటి, ఎర్రటి లేదా రాగి రంగు మచ్చలు, చర్మంపై బొడిపెలు, గడ్డలు, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, బలహీనత, నొప్పి తెలియని పుండ్లు, చేతివేళ్లు వంగిపోవడం, పాదాల్లో వైకల్యాలు, ముఖంలో అసాధారణ మార్పులు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ప్రజలు తమ ఇంటికి వచ్చే ఆరోగ్య బృందాలకు సహకరించాలని, లక్షణాలు ఉంటే దాచకుండా తెలియజేయాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షచేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి అనుమానిత కేసును గుర్తించి వెంటనే ్రాజ/ఖ్రాజకి రిఫర్ చేయాలని, ఏ ఒక్క కేసు కూడా మిస్ కాకుండా చూడాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని, ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సతో వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు.మనందరి సంకల్పం ప్రతి ఇంటికి చేరుదాం, ప్రతి కేసును గుర్తిద్దాం, ప్రతి రోగికి చికిత్స అందిద్దామని పిలుపునిచ్చారు.



ఘనంగా దసరా వేడుకలు.కన్నుల పండగగా దుర్గమ్మ శోభాయాత్ర

- పోటీపడి కలశం, చీరలను దక్కించుకున్న భక్తులు...

జగిత్యాల/గొల్లపల్లి : (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22: గొల్లపల్లి

మండల పరిధిలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా దసరా పర్వదినాన బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యుల పౌరోహిత్యంలో విశేష పూజలు, వాహన పూజ, మంటప పూజలు, మహానివేదన, బలిహరణం, శమీ పూజా కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు.పోటీపడి వేలం పాటలు: నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న అమ్మవారి చీరలు, మహా కలశానికి నిర్వహించిన వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొన్నారు.మహా కలశం: సింగారపు గంగన్న-లక్ష్మి దంపతులు రూ. 11,516

బాల త్రిపురసుందరి అలంకరణ చీర: బొమ్మన కుమార్-మాధవి దంపతులు రూ. 5,516 శ్రీ మహాచండీ దేవి చీర: పుట్టరాయమల్లు- నరసవ్వ దంపతులు రూ. 5,500 అన్నపూర్ణా దేవి చీర: సామల రాజేశ్వరి-జనార్ధన్ దంపతులు రూ. 4,516 గాయత్రీ మాత చీర: బొమ్మన వెంకటేశం-రమ దంపతులు రూ. 4,500

మహాలక్ష్మి దేవి చీర: సింగారపు కుమార్-జమున దంపతులు రూ. 4,500 సరస్వతి దేవి చీర: ఎనగందుల తిరుపతి-సంతోష దంపతులు రూ. 4,500

దుర్గాదేవి అలంకరణ చీర: గరిగంటి పవన్ రూ. 3,600 శ్రీ రాజరాజేశ్వరి దేవి చీర: రేవెల్ల గంగన్న-సునీత దంపతులు రూ. 3,300



మహిషాసుర దేవి చీర: సింగారపు లచ్చయ్య-శాంతవ్వ దంపతులు రూ. 3,200 వైభవంగా శోభాయాత్ర నిమజ్జనం: పూజల అనంతరం గ్రామ పురవీధుల్లో అమ్మవారి శోభాయాత్ర వైభవంగా సాగింది. యువతుల కోలాటాలు, డీజే చప్పుళ్లు, భక్తుల నృత్యాలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సాయంత్రం గురుస్వామి బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో మహిషాసుర మర్దిని ఘట్టాన్ని ఆవిష్కరించారు. అనంతరం జమ్మి చెట్టుకు విశేష పూజలు నిర్వహించి, గ్రామస్తులు ఒకరికొకరు జమ్మి ఆకులను (బంగారం) ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు



తెలుపుకున్నారు. చివరగా గ్రామ చెరువులో దుర్గాదేవి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో దుర్గా భవాని సేవా సమితి వ్యవస్థాపకులు, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ, భవాని దీక్షాపరులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేగు బంధం లేకపోయినా, కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

జగిత్యాలలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటుచేసుకుంది. శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఒక అనాథ వ్యక్తి మృతి చెందగా, ఆశ్రమ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్ అతనికి అంత్యక్రియలు నిర్వహించి పెద్ద మనసు చాటుకున్నారు.

అసలు విషయం ఏంటంటే...

గత తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతుండగా కొందరు గమనించి, రాజేశుని గుట్ట, జగిత్యాలలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటున్నాడు.బుధవారం ఉదయం లేచి ఆరోగ్యం బాగాలేదని, చలిగా ఉందని చెప్పి టీ తాగి బెడ్ షీట్ కప్పుకొని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగండాక్టర్ ను తీసుకువచ్చి చూపించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, చింతకుంట వద్ద గల శ్మశానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్యకోశాధికారి కప్పల చంద్రమౌళి మేనేజర్ మోటూరి నాగలింగం, ఆశ్రమ నిర్వాహకులు,



వృద్ధులు పాల్గొన్నారు.

పేగు బంధం లేకపోయినా, కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రాజేశుని శ్రీనివాస్ సేవలను ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కొనియాడారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటామని, అలాగే ప్రజలు తమ జన్మదినం, వివాహ వార్షికోత్సవం, పెద్దల జయంతి, వర్ధంతి రోజులను ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన సదుపాయం కల్పించవచ్చని తెలిపారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో పని చేస్తున్న డాక్టర్లుసిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతిపత్రం..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వివిధ క్యాడర్లో పనిచేస్తున్న సిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరుతూ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ

నేషనల్ హెల్త్ మిషన్ అనేది ఒకప్పుడు యూపీ ప్రభుత్వ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది...

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ 1,2 తేదీల లోనే జీతాలు వస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం అని అన్నారు....

జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావకానాలు తీసుకురావడం జరిగింది.

ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు...



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22







పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు.
జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ,
ప్రజలకు భద్రత కల్పించడం, సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.
పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని పేర్కొన్నారు.
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ
దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో పనిచేయడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కర్తవ్యమని తెలిపారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలను రక్షించడం, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖను సంప్రదించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం, సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు.పోలీసు అమరవీరుల ఆశయాలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమము అనంతరం పోలీసు కుటుంబ సభ్యులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అమర వీర పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర దహనంలో వినూత్న ప్రదర్శన.బొద్దింకలతో వ్యంగ్య సందేశం..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మక జమ్మిగద్దె వద్ద నిర్వహించిన మహిషాసుర దహన కార్యక్రమంలో ఓ వినూత్న ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విజయదశమి వేడుకల్లో భాగంగా కనకదుర్గ సేవా సమితి మహిషాసురుడి చేతిలో బొద్దింకను ఉంచి వ్యంగ్యంగా ఓ ప్రత్యేక సందేశాన్ని ప్రదర్శించింది.బొద్దింకల వంటి వ్యక్తులను నమ్మకండి అంటూ ప్రదర్శించిన ఈ సందేశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.దేశవ్యాప్తంగా కాక్రోజ్ జనతా పార్టీ పేరుతో జరుగుతున్న నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఈ ప్రదర్శనకు ప్రాధాన్యత ఏర్పడింది. విజయదశమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ వినూత్న ప్రదర్శన ప్రజల దృష్టిని ఆకర్షించింది. జమ్మిగద్దె వద్ద జరిగిన ఈ కార్యక్రమం పండుగ సందడిలో ప్రత్యేక చర్చకు దారితీసింది.

పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి....

జగిత్యాల/వెల్గటూర్: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:

.

వెల్గటూర్ మండలంలోనీ కిషన్ రావు పేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొమురయ్య, శ్రీనివాస్ల కుటుంబాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం గుండెపోటుతో మృతి చెందిన మొకనపెల్లి చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని, కుటుంబాన్ని ఆదుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సప్ప తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం.జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం;జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.

పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 22:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.
విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు.
అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు, ధైర్యసాహసాలు, విధి పట్ల అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల రక్షణలో భాగంగా 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
దేశవ్యాప్తంగా నేరాల నియంత్రణ, ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు.
ప్రతి పోలీస్ సిబ్బంది కష్టపడి, ఎన్నో వ్యక్తిగత త్యాగాలు చేస్తూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా, వృత్తి నైపుణ్యంతో, మానవీయ దృక్పథంతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కూడా స్మరించుకోవడం మన బాధ్యత అని తమ కుటుంబ సభ్యులను కోల్పోయినప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతున్న అమరవీరుల కుటుంబాల త్యాగం, సహనం, మనోధైర్యం ఎంతో గొప్పవని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, పోలీస్ స్టేషన్ల ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పోలీస్ శాఖకు, ప్రజలకు మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ధైర్యసాహసాలు, సేవాభావం, అంకితభావం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ సేవకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమం, పిల్లల విద్య, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకత, జవాబుదారీతనం, మానవీయ దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అమరవీరుల ధైర్యసాహసాలు, త్యాగాలను మాటల్లోనే కాకుండా, వారి స్ఫూర్తితో నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించడం ద్వారా గౌరవించాలని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు మరోసారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనశీత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.
ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి,రాములు,రవికుమార్,సి.ఐ లు ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



